శ్రీరస్తు    శుభమస్తు    అవిఘ్నమస్తు

# మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వానము 2025

దేవాదాయ ధర్మాదాయ శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నిత్య కళ్యాణము పచ్చతోరణములతో విరాజిల్లుచున్న



# శ్రీ వీరేశ్వరస్వామి వారి దేవస్థానం మురమళ్ళ

శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి **బుధవారం** నుండి ఫాల్గుణ శుద్ధ తదియ **ఆదివారం** వరకు

ది. **26-02-2025** నుండి ది. **02-03-2025** వరకు

**నిత్యకళ్యాణం, సేవలు, ఈ-హుండి, ఈ-డొనేషన్ ఆన్‌లైన్ సేవలు బుకింగ్ కొరకు:**

**www.sriveereswaraswamytemple.com, aptemples.ap.gov.in**



శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

# మహాశివరాత్రి మహోత్సవ

# ఆహ్వాన శుభపత్రిక

శ్లో॥ పూజ్యాయ వీరభద్రాయ - ధక్షయజ్ఞ భగ్నకాయ
దుష్టకర్మఛేదితాయ - శిష్టరక్షణ దీక్షితాయ
ఆర్తత్రాణ పరాయ - అభయ హస్తాయ
నిత్యకళ్యాణ రూపాయ - నిగమార్థ ప్రకాశాయ
భుక్తి ముక్తి ప్రదాతాయ - మురమళ్ళ నివాసాయ
శరభ శరభాయ - వీరేశ్వరాయ మహంభజే

# శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వర స్వామి వారి దేవస్థానం

## మురమళ్ళ

భారద్వాజాంతర్భూత పవిత్ర వృద్ధ గౌతమీ నదీ తీరమైన మురమళ్ళ గ్రామంలో కొలువై ఉన్న నిత్య కళ్యాణం - పచ్చతోరణంగా భాసిల్లుతూ భక్తుల కోర్కెలు తీర్చుతూ విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వారికి మహాశివరాత్రి సందర్భముగా స్వస్తిశ్రీ శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి బుధవారం అనగా ది. 26.02.2025 నుండి ఫాల్గుణ శుద్ధ తదియ ఆదివారం ది. 02.03.2025 వరకు జరుగు మహోత్సవ కార్యక్రమములలో పాల్గొని స్వామివారికి దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారికి అమ్మవార్ల కృపకు పాత్రులయి తరించ ప్రార్థన.

## కార్యక్రమములు

### బుధవారం
### ది. 26-02-2025



ఉ॥గం॥ 4.00 నుండి స్వామి వార్కి అభిషేకములు అమ్మవార్కి కుంకుమపూజలు జరుపబడును

ఉ॥ గం. 5.00 ల నుండి 7.00 వరకు భజనా కార్యక్రమము జరుపబడును.

ఉ॥ గం. 7.00 ల నుండి 11.00 వరకు సాంస్కృతిక కార్యక్రమము జరుపబడును.

**శ్రీ స్వామివారికి ద్వాదశ (పండ్రెండు) పుష్కరనదీ జలాలతో అభిషేకం ఉదయం 11.00 గం॥లకు ప్రారంభం**

### సాంస్కృతిక కార్యక్రమాలు

సాయంత్రం 5.00 గం॥ల నుండి ధూపసేవ, శూలాల సంబరం సాయంత్రం గం॥ 6.30 ని॥లకు అఖండ దీపారాధన.

సాయంత్రం 5.00 గం॥ల నుండి రాత్రి 7.00 గం॥ల వరకు సాంస్కృతిక కార్యక్రమము జరుపబడును.

రాత్రి 7.00 గం॥ల నుండి 8.00 గం॥ల వరకు జ్యోతిర్లింగార్చన జరుపబడును.

రాత్రి 7.00 గం॥ల నుండి గం॥ 9.00 గం॥ల వరకు సాంస్కృతిక కార్యక్రమము జరుపబడును.

రాత్రి గం॥ 8.30 ని॥ల నుండి గం॥ 10.30 ని॥ల వరకు దాట్ల వంశీయులచే అభిషేకము.

రాత్రి 9.00 గం॥ల నుండి 12.00 గం॥ల వరకు సాంస్కృతిక కార్యక్రమము జరుపబడును.

రాత్రి 11.45 గం॥లకు లింగోద్భవ కాలదర్శనము అనంతరం స్వామివారికి అమ్మవారికి మహా నివేదన, తదుపరి నిత్యకళ్యాణము

### గురువారం
### ది. 27-02-2025

ఉ॥ గం॥ 6.00 నుండి స్వామి వారికి అభిషేకములు అమ్మవారికి కుంకుమపూజలు జరుపబడును

సాయంత్రం 6.00 గం॥ల నుండి రాత్రి 09.00 గం॥ల వరకు సాంస్కృతిక కార్యక్రమము జరుపబడును.



**శుక్రవారం**
**ది. 28-02-2025**

ఉ॥ గం॥ **6.00** నుండి స్వామి వారికి **అభిషేకములు** అమ్మవారికి **కుంకుమపూజలు** జరుపబడును
సాయంత్రం **5.00** గం॥ల నుండి రాత్రి **9.00** గం॥ల వరకు **సాంస్కృతిక కార్యక్రమము జరుపబడును.**

**స్థిరవారం**
**ది. 01-03-2025**

ఉ॥ గం॥ **6.00** నుండి స్వామి వారికి **అభిషేకములు** అమ్మవారికి **కుంకుమపూజలు** జరుపబడును
సాయంత్రం **5.30** గం॥ల నుండి రాత్రి **8.00** గం॥ల వరకు **సాంస్కృతిక కార్యక్రమము జరుపబడును.**

**ఆదివారం**
**ది. 02-03-2025**

ఉ॥ గం॥ **6.00** నుండి స్వామి వారికి **అభిషేకములు** అమ్మవారికి **కుంకుమపూజలు** జరుపబడును
మధ్యాహ్నం **2.00** గం॥ల నుండి ఆలయ ప్రాంగణం నుండి **శ్రీ స్వామివార్లను అమ్మవార్లను** గోదావరి చెంతకు బాణా సంచా కాల్పులతో
**కేరళ వాయిద్యాలతో** (చండా మేళం) మరియు రుంజలు బ్యాండ్ వాయిద్యాలతో, విన్యాసాలతో మరియు కోలాటములతో, నృత్యములతో,
మేళాతాళములతో భక్తజన సందోహంతో భారీ ఊరేగింపుగా వృద్ధ గౌతమీ వారధి ప్రక్కన **పుష్కర్ ఘాట్** దగ్గర



సాయంత్రం **4.00** గం॥ల నుండి **సాంస్కృతిక కార్యక్రమము జరుపబడును.**
అలయ పురోహితులు, అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో గోదావరి మాతకు
**పంచహారతులు** ఇవ్వబడును. అనంతరం పవిత్ర వృద్ధ గౌతమి నదిపై
హంస వాహనంలో శ్రీ స్వామివార్ల అమ్మవార్ల **తెప్పోత్సవము** జరుగును.

సూచన : సమయానుకూలముగా కార్యక్రమములు మార్పు చేయబడును.

## నిత్య పూజలు



ప్రథమాభిషేకము : రూ.150/- (పంచామృతాలతో నిజరూపలింగానికి)

అభిషేకము : రూ. 20/- (ఉ॥ 6 గం॥ల నుండి ఉ॥ 11 గం॥ల వరకు)

గోపూజ : రూ. 116/- (ఉ॥ 7 గం॥ల నుండి 11 గం॥ల వరకు)

కళ్యాణం : రూ. 1000/- (సా॥ 5..30 గం॥ల నుండి రా॥ 9.30 గం॥ల వరకు

## నెలవారి పూజలు

రుద్రహోమము : రూ. 500/- ప్రతి నెల శివుని జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రము రోజున (భక్తుల యొక్క గోత్ర నామములతో జరిపించబడును)

చండీ హోమము : రూ. 500/- అమ్మవారి ప్రీతికరమైన పౌర్ణమి తిథి రోజున (భక్తుల యొక్క గోత్ర నామములతో జరిపించబడును)

లక్షపత్రిపూజ : రూ. 800/- మహా శివుని ప్రీతికరమైన ప్రతినెల మాసశివరాత్రి రోజున (భక్తుల యొక్క గోత్ర నామములతో జరిపించబడును)

## వార్షిక పూజలు

బ్రహ్మోత్సవములు : రూ. 1116/- (చారిత్రక పురాణములు ఆధారముగా వైశాఖ శుద్ధ పంచమి రోజున శ్రీ స్వామివారికి కళ్యాణము జరిగిన రోజున అత్యంత వైభవముగా 5 రోజులు బ్రహ్మోత్సవములను భక్తుల యొక్క గోత్ర నామములతో వైభవముగా జరిపించబడును.

లక్షరుద్రాక్షపూజ : రూ. 250/- (మహాశివరాత్రి తరువాత అంతటి పర్వతిథి అయిన శ్రావణ బహుళ త్రయోదశి అనగా మాసశివరాత్రి రోజున.

పుష్కరనదీ జలాభిషేకం : రూ. 200/- (మహాశివరాత్రి సందర్భముగా భారతదేశములోగల పుణ్యనదులైన గంగానది, కాశి, నర్మదానది, నాదేశ్వర్, సరస్వతినది, భీంపూర్, యమునానది, మధుర, గోదావరినది, రాజమహేంద్రవరం, కృష్ణానది, విజయవాడ, కావేరినది, శ్రీరంగపట్నం, భీమరథినది, బాణతీర్థం, పుష్కరిణీనది అజ్మీర్, తుంగభద్రానది మంత్రాలయం, సింధూనది, లే(కాశ్మీర్), ప్రణితానది, కాళేశ్వరం యొక్క నదీజలాలతో శ్రీస్వామివారికి అభిషేకము అత్యంత వైభవముగా భక్తుల యొక్క గోత్రనామములతో జరిపించబడును.

# స్థల పురాణం

భారద్వాజాంతర్భూత పావన వృద్ధ గౌతమీ నదీతీరమందు ఉన్న సుప్రసిద్ధమైన మురమళ్ళ దివ్య క్షేత్రములో నిత్య కళ్యాణము పచ్చ తోరణముతో విరాజిల్లుచూ శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామి వారు ప్రత్యేక్ష దైవముగా ప్రకాశించుచున్నారు. శ్రీస్వామివారికి నిత్యకళ్యాణము జరుగు విశేషమునకు కారణమేమనగా దక్షయజ్ఞ ధ్వంసమునకు ఉద్భవించిన శ్రీ వీరభద్రుడు కోటి సూర్య ప్రకాశములతో ఉగ్రరూపుడై దక్షుడిని సంహరించి యజ్ఞమును ధ్వంసం చేసెను. తదుపరి శ్రీ మహావిష్ణువు కోరికపై దక్షయాగము పూర్తి చేయుటకు సమ్మతించి దక్షుడి మొండెమునకు మేక తలను తగిలించి దక్షుడిని బ్రతికించెను. పిదప దక్షునిచే వేదోక్తముగా యజ్ఞము పూర్తిచేయించిన తరువాత కూడా వీరభద్రు కోపాగ్నిని వీడలేదు. సతీదేవి యోగశక్తితో అగ్నిపుట్టించుకుని అందులో ఆహుతైన కారణమే శ్రీ వీరభద్రుని కోపాగ్నికి కారణమని గ్రహించిన మహామునులు, దేవతలు భయకంపితులై వీరభద్రుని శాంతింపజేయుటకు శ్రీ మహావిష్ణువును ప్రార్థించిరి. అంతట శ్రీ మహావిష్ణువు నరసింహావతారం దాల్చి శ్రీ వీరభద్రుని శాంతింపజేయుటకు ప్రయత్నించెను. నరసింహావతారంలో ఉన్న విష్ణుమూర్తి ఎంత ప్రయత్నించినను వీరభద్రుడు శాంతించకపోవడంతో వెనువెంటనే మహావిష్ణువు నరసింహావతారంలో ఉన్న తన లీలను అచటనే వదలి వీరభత్రుని శాంతింపజేయుటకు త్రిమూర్తులందరూ ఆదిపరాశక్తిని ధ్యానించగా ఆదిపరాశక్తి ప్రత్యక్షమై కారణమేమని అడిగెను. కోటి సూర్యులకాంతితో ఉగ్రరూపుడైన వీరభద్రుడు చుచుటకు భయంకరముగా ఉన్నందున లోకమునకు శాంతి కలగదని వీరభద్రుని శాంతింపజేయమని కోరెను. అంతట ఆదిపరాశక్తి షోడశ కళలలో ఒక కళను భద్రకాళి నామంతో వీరభద్రుని శాంతింపజేయుటకు భూలోకమునకు పంపెను. భద్రకాళీ అమ్మవారు తన శక్తి కొలది ఎంత ప్రయత్నించిననూ వీరభద్రుడు శాంతించకపోవడంతో "అశ్శరభశ్శరభ" అనుచూ భద్రకాళి అమ్మవారు కన్యారూపము దాల్చి గౌతమి నది నుండి బయటకు వచ్చి వీరభద్రుని చూచెను. అంతట వీరభద్రుడు కన్యారూపములో ఉన్న భద్రకాళిని చూసి శాంతించెను. అప్పడు వీరిరువురికీ మునిమండలి యందు గాంధర్వ వివాహ పద్ధతిలో కళ్యాణము జరిపి శాంతింపజేసిరి. ఈ పవిత్ర ప్రదేశమైన గౌతమి నదీ తీరమున మహామునులందరూ ఆశ్రమములు ఏర్పరచుకొనిన ప్రదేశము మునిమండలి. ప్రస్తుతము వాడుకలో ఉన్న మురమళ్ళ గ్రామము. ఆనాటి నుండి మహామునులందరూ శ్రీ వీరేశ్వర స్వామివారికి గాంధర్వ వివాహ పద్ధతితో నిత్య కళ్యాణము చేయుచుండిరి. లోక ప్రసిద్ధి గాంచిన శ్రీ స్వామివారి నిత్య కళ్యాణమునకు నిత్యము అగస్త్యుడు. శుకుడు. విశ్వామిత్రుడు. వశిష్ఠుడు. గౌతముడు. భార్గవుడు. వ్యాసుడు. భారద్వాజుడు. మారీచుడు. కశ్యపుడు. మార్కండేయుడు. నారదులవారు మొదలైన ఋషీశ్వరులందరూ వేంచేచుదురని పురాణము నందు కలదు. ఈ పద్ధతి ప్రకారమే నేటికీ శ్రీ స్వామి వారికి నిత్యకళ్యాణము చేయుట ఆనవాయితీగా వచ్చుచున్నది.

కాలక్రమమున గౌతమి నది వరదల కారణంగా ఒడ్డున ఉన్న ఆలయం నదిలోకి పడిపోయింది. అప్పుడు సమీపమున గల కొమరగిరి వాస్తవ్యులు శైవులు వెలువలి శరభరాజు గారి స్వప్నంలో శ్రీస్వామి వారు కనిపించి ఆలయ స్థితిని తెలిపి పున :నిర్మాణం చేయవలసిందిగా చెప్పెను. వెంటనే వారు కొందరి భక్తుల సహాయంతో శిధిలాలయంలో ఉన్న లింగమును వెలికితీయుటకు బయలుదేరెను. అంతట ఆలయంలో ఉన్న లింగమును గునపములతో లేవనెత్తుటకు ప్రయత్నించగా గునపముల దెబ్బకు లింగము పై భాగము నుండి నెత్తురు ప్రవహించినది. అంతట భయభ్రాంతులైన వారు శ్రీ స్వామివారిని ప్రార్థించగా అశరీరవాణి ఇలా పలికాందట. అచ్చట సమీపమున గల ఐ.పోలవరం గ్రామంలో శ్రీ బాణేశ్వర స్వామి వారి ఆలయమునకు చేతులపై తీసుకుని వెళ్ళవలసిందని ఆ మార్గంలో "నాకనుకూలముగా ఉన్నచోట నేనాగగలనని" పలికెను. వెంటనే వారు ఆ మహాలింగమును చేతులపై ఉంచుకొని జయజయ నాదములతో తోడ్కొని వచ్చుచుండగ మురమళ్ళ గ్రామం దాటు లోపల ఒక పవిత్ర స్థలము చేరేసరికి ఆ దివ్యలింగము మహాభారం వహించింది. భక్తులు భారమును తట్టుకోలేక స్వామి వారి ఆజ్ఞగా తలచి ఆ లింగమును అచటనే ఉంచి ఆలయము, గోపురము

నిర్మించి ప్రతిష్ఠ చేయించి పూర్వం వలె మహావైభవముగా నిత్య కళ్యాణము జరిపించుచుండిరి. ఎప్పటిలాగానే శ్రీ స్వామివారి మహత్యములు పూర్వము వలె ఇప్పటికీ కానవచ్చుచున్నవి. శ్రీ స్వామి వారి ప్రత్యక్ష నిదర్శనములు ధరణిపై బాగా వ్యాప్తిచెందెను. పూర్వం ద్రావిడులు రౌతు పేరమ్మ అను ధనికురాలు సముద్రంలో ఓడపై ప్రయాణించుచుండగా మార్గ మధ్యలో తుఫాను కారణంగా ఓడ సముద్రంలో చిక్కుకుపోయింది. వెంటనే ఆమె శ్రీస్వామివారిని ప్రార్థించి ఓడ ఒడ్డుకు చేరినచో మంటపం నిర్మించగలనని మొక్కుకొనగా శ్రీ స్వామి వారి అనుగ్రహంతో ఓడ దరికి చేరుకుంది. వెంటనే ఆ భక్తురాలు నల్లరాయిపలకతో మండపము నిర్మింపచేసెను.

పెద్దాపురం సంస్థానం వారు శ్రీ స్వామివారికి కళ్యాణము, అభిషేకము, పూజలు వారి గోత్రనామములతో జరిపించమని ఒక బ్రాహ్మణుని చేత రెండు మామిడిపండ్లు శ్రీ స్వామివారికి సమర్పించవలసినదిగా పంపిరి. ఆ రోజులలో వాహన సౌకర్యం లేని కారణంగా ఆ విప్రోత్తముడు కాలినడకన మునిమండలి బయలుదేరెను. మార్గమధ్యమున క్షుద్బాధకు (ఆకలికి) ఆగలేక ఆ బ్రాహ్మణుడు ఒక మామిడిపండును తీసుకుని వటవృక్షము కింద కూర్చుని అచట నుండేశ్రీ స్వామివారికి సమర్పించి భుజించెను. అనంతరం సంస్థానాధీశులు చెప్పిన ప్రకారం శ్రీ స్వామివారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమ పూజలు, కళ్యాణము చేయించి, ప్రసాదము తీసుకుని వెళ్ళి ఇచ్చెను. ఆ రోజు సంస్థానాధీశులవారికి శ్రీ స్వామివారు స్వప్నమున కనిపించి నీవు పంపిన మామిడిపండ్లలో ఒకటి మాత్రమే ముట్టినది మిగిలినది నాకు ముట్టలేదని చెప్పి అంతర్ధానమయ్యెను. తెల్లవారగానే ఆ బ్రాహ్మణుని తీసుకురావలసిందిగా రాజు భటులను ఆజ్ఞాపించెను. కబురు వినిన ఆ బ్రాహ్మణుడు వెంటనే బయలుదేరి వచ్చి రాజుకు నమస్కరించి కబురు పెట్టిన సంగతిని తెలుపమని కోరెను. రాజుగారు బ్రాహ్మణునితో విప్రోత్తమా, మీరు అబద్ధములు ఆడువారు కారు. కాబట్టి నిజము చెప్పవలసినదిగా కోరుచున్నాను అని రాజు పలికెను. నిన్న రాత్రి స్వప్నము శ్రీ స్వామివారు దర్శనమిచ్చి వారికి మేము పంపిన మామిడిపండ్లలో ఒకటి మాత్రమే ముట్టినదని మిగిలిన ముట్టలేదని సెలవిచ్చిరి. కానీ మీరు నిజము దాచక యధార్థము చెప్పవలనని రాజుగారు బ్రాహ్మణుని కోరెను. అంతట ఆ వృద్ధ బ్రాహ్మణుడు మహారాజుకు నమస్కరించి తన తప్పును మన్నించమని ప్రార్థించుచూ క్షుద్బాధకు ఆగలేక మార్గ మధ్యమున ఒక మామిడి పండును స్వామివారికి సమర్పించి ఆ పండును తాను భుజించిన సంగతి చెప్పెను. ఇది విని రాజుగారు కరుణామయుడై ఆ ఫలమును సాక్షాత్తు శ్రీ స్వామి వారు భుజించినట్లు భావించి ఆ బ్రాహ్మణుడికి గృహకృత్యములు ప్రసాదించి వసతి కల్పించి పంపెను. ఒకానొకరోజున మహారాజు శ్రీ స్వామివారిని దర్శించుకుని శ్రీ స్వామివారి దర్శనమునకై మునిమండలికి వచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకుని భుజించుటకై నిత్యము శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారిని ఆరాధించే వృద్ధ దంపతుల ఇంటికి వచ్చెను. ఆ వృద్ధ బ్రాహ్మణ దంపతులు వండుకొను పదార్థములతో రాజుగారికి ఆతిధ్యమిచ్చి తృప్తిపరచెను. ఆతిధ్యం స్వీకరించిన తరువాత మహారాజు తన బసకు చేరుకొని వృద్ధ బ్రాహ్మణునికి కబురుపెట్టి ఆ మహారాజు వారితో ఇలా పలికెను. మీరు ఆతిధ్యమిచ్చిన పదార్థమందు వడ్డించిన పచ్చడి చాలా మధురముగా ఉంది. ఆ పచ్చడి ఏమిటో తెలుప వలసినదిగా కోరెను. ఆ వృద్ధ బ్రాహ్మణుడు ఏమి చెప్పాలో తోచక అయ్యా, నేను నా భార్య వృద్ధులము. మాకు సంతానము లేదు. తినడానికి తిండి లేక దరిద్ర్యమును అనుభవించుచున్నాము . ఏమి చెప్పటకు నాకు నోరు ఆడుటలేదు అనెను. అప్పుడు ఆ మహారాజు మీకేమి భయము లేదు. ఆ పదార్థము మిక్కిలి మధురముగా ఉండుట చేత తెలుసుకొనుటకై మిమ్మల్ని అడిగితిని అని చెప్పెను. ఆ బ్రాహ్మణుడు భయపడుతూ అయ్యా, పచ్చడికి ఏమిలేక గరిక పోచలను తెచ్చి పచ్చడి చేసుకొంటిమి. అదియే మీకు ఆతిధ్యమందు పెట్టితిమని పలికెను. మహారాజు వారి మాటలకు సంతోషించి కొమరిగిరి గ్రామంలో "గరిక పోచ మాన్యము" అనే పేరుతో కొంత భుమిని ఆ బ్రాహ్మణుడికి దానము చేసెను. నిత్య కళ్యాణమూర్తి అయిన శ్రీ వీరేశ్వరస్వామి తన సిరికి గల కారణమని ఆ బ్రాహ్మణుడు తలచి సంతోషించెను.

భాగ్యనగరం ఠాణాలో "కాశినకురు" ప్రస్తుతము వాడుకలో ఉన్న కేశనకుర్రు ఠాణాలో పనిచేయుచున్న శంభన్న, రామన్నలకు శ్రీ స్వామివారిపై ఉన్న భక్తి అపారమైనది. అదే భక్తితో ఠాణా నుండి నవాబుకు పంపవలసిన సొమ్ము పంపక శ్రీ స్వామివారి నిత్య కళ్యాణమునకు ఖర్చు చేయుచుంటిరి. ఒకరోజు

నవాబు కాశినకురు ఠాణా నుండి ఎంత పైకము వచ్చినది జమా ఖర్చులు తెలుపవలసినదిగా దివానును కోరెను. అంతట దివాను ఈ మధ్యకాలంలో "కాశినకురు" ఠాణా నుండి సొమ్ము వచ్చుట లేదని నవాబుకు చెప్పెను. నవాబు శంభన్న, రామన్నలకు కబురు పంపి వారిని రప్పించి ఠాణాలో సొమ్ము ఎంత నిలువ ఉందని ప్రశ్నించెను. వారు నోటితో చెప్పలేక చిట్టాను దివాను ముందుంచిరి. దివాను చిట్టాను పరిశీలించి అందులో ఉన్న సొమ్మంతయూ శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామివారి నిత్యకళ్యాణమునకు ఖర్చు చేసినట్లు ఉండడాన్ని గ్రహించి ఈ విషయాన్ని నవాబుకు తెలిపెను. అంతట నవాబు శంభన్న, రామన్నలపై ఆగ్రహించి ఎవరి అనుమతితో సొమ్ము కర్చు చేశారని వారిని దండించెను. సొమ్ము తిరిగిచ్చేంత వరకు వదలమని వారిని కారాగారమందు బంధించెను. శంభన్న, రామన్నలు ఆహారము త్యజించి అహర్నిశలు శ్రీ స్వామివారిని ధ్యానించుచూ కారాగారములో కాలము గడుపుచుండిరి. శ్రీ స్వామివారికి వీరిపై అనుగ్రహం కలిగి నందివాహనరూపుడై నవాబునకు స్వప్నమున కనబడి కారాగారమందు బందించిన శంభన్న, రామన్నలను విడిచిపెట్టమని పలికెను. లేనియెడల నీ రాజ్యము ధ్వంసం చేసేదనని పలికి స్వామి అంతర్ధానమయ్యెను. అంతట నవాబు శ్రీ స్వామి చెప్పిన మాటలు పట్టించుకోకుండా  తెల్లవారగానే నవాబు కారాగారమున బందీగా ఉన్న శంభన్న, రామన్న తన వద్దకు రప్పించుకుని పైకము ఇమ్మని అడిగెను. వారు పైకము శ్రీ స్వామి వారికి ఖర్చు చేసితిమని పలుకగా నవాబు కోపావేశముతో వారిని కొరడతో దెబ్బ కొట్టెను. వీరిద్దరినీ విడిచిపెట్టమని సాక్షాత్తు శ్రీ స్వామివారు ఆజ్ఞాపించినా పెడచెవిన పెట్టిన ఆ నవాబు వీపుపై ఆ దెబ్బ తగిలెను. అంతట ఆ నవాబు స్వామి చెప్పినదంతయూ నిజమని గ్రహించి ఇలా  పలికెను 'అయ్యా  మీ  స్వామి సత్యమూర్తి, కరుణామయుడు'. సాక్షాత్తు స్వామి స్వప్నములో కనిపించి హెచ్చరించిననూ మాట వినక మిమ్ములను శిక్షించాను. నా తప్పులను మన్నించమని వేడుకొని ఠాణా నుండి వచ్చిన ద్రవ్యమును శ్రీ స్వామివారికి ఖర్చు చేయగా మిగిలిన ద్రవ్యమునే భాగ్యనగరమునకు పంపవలసినదని సర్వ హక్కులతో పట్టా రాసిచ్చి అతిథి మర్యాదలు చేసి పంపించమని ఆజ్ఞాపించెను.

శ్రీ స్వామివారిని దర్శించాలని "దానం" అనే రజకునకు కోరిక కలిగినది. శంభన్న, రామన్నలను అంచ బోయిలతో మునిమండలి తోడ్కొని పోవుటకై వీరితో పాటు దానం కూడా బయలు దేరెను. శ్రీ స్వామి వారిని సమీపిస్తుండగా శ్రీ స్వామి వారి శిఖర దర్శణం అగుచున్నదని పల్లకీలో వారితో పలికెను. అంతట వారు పల్లకీ దింపమని అజ్ఞాపించి పల్లకీ నుండి దిగి పాద ప్రక్షాళన చేసుకొనుటకై అటు ఇటు చూచెను. సమీపంలో నీరు లేక పోవడంతో స్వామి వారి శిఖరము దర్శించుకొని నమస్కరించెను. అప్పుడు దానం అనే రజకుని పిలిచి నీవు మాతో భాగ్యనగరము నుండి శ్రమ పడి స్వామిని దర్శించుటకై వచ్చావు. నీకు కావలసినది కోరుకోమని శంభన్న, రామన్నలు పలికెను. ఆ మాటలు విన్న రజకుడు  అయ్యా,  నాకు నాలుగు ఎకరములు భూమిని  ఇక్కడ ఇప్పించమని  కోరెను. వారు నాలుగు ఎకరముల భూమిని రజకుడయిన దానమునకు ఇచ్చిరి. తరువాత దానం రెండెకరాల భూమిలో చెరువులు తవ్వించి మిగిలిన రెండెకరాల భూమిని శ్రీ స్వామి వారి నివేదనకు గాను ఇచ్చేను. వాటితో శంభన్న, రామన్నలు నిత్యకళ్యాణములు, అభిషేకములు, పూజలు అతి వైభవముగా జరిపించుచుండిరి. ఇప్పటికీ అన్నంపల్లి గ్రామం మలుపులో ఉన్న చెరువునకు దానం వారి చెరువు అని నామధేయం గలదు. పక్కనే భూమి నేటికీ గలదు.

శ్రీ స్వామి వారు ప్రత్యక్ష నిదర్శనములు తరుచూ కానవచుచున్నవి. శ్రీ వీరేశ్వర స్వామివారి దివ్య క్షేత్ర పాలకులు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి. ఈ క్షేత్రములో కుమ్మరిసారె, గానుగ చప్పుడు, యంత్రములశబ్దములుగానీ పనికిరావు. యంత్రములు, వగైరా నడిపి చాలా మంది నష్టపోయిరి. ఈ గ్రామంలో కుమ్మరి గానీ, గానుగ తిప్పువారు కానీ ఇచ్చట నేటికీ నివసించుటలేదు. శ్రీ స్వామివారికి మురమళ్ళ సమీపమున గల ఐ.పోలవరం గ్రామ కాపురస్తులు, జమిందారులు రెండు వంద ఎకరాల భూమిని ధూపదీపనైవేద్యమునకు, నిత్య కళ్యాణ మహోత్సవములు జరిపించుటకుగాను దానం చేసిరి. శ్రీ స్వామి వారి నిత్యకళ్యాణము చేయించిన, చూచిన ఆయురారోగ్య సౌభాగ్య సంపదలు, సంతతి, అన్యోన్యతను పొందుటయేకాక భక్తులు ఏ కోరికతో స్వామిని ఆరాధించుచున్నారో ఆయా కోరికలు తక్షణమే సిద్ధింపచేసుకొను చున్నారు. ముఖ్యంగా వివాహము స్థిరపడక జాప్యము జరుగుతున్న యెడల శ్రీ స్వామి వారికి కళ్యాణము చేయించిన శీఘ్రముగ వివాహము జరుగునని భక్తుల ప్రగాఢ విశ్వాసము.

# అమ్మాయికైనా, అబ్బాయికైనా **వివాహం ఆలస్యం అవుతుందా ?**

## అయితే www.sriveereswaraswamytemple.com లాగిన్ కండి.



మురమళ్ళ, ఐ.పోలవరం మండలం,

ఫోన్ : 08856-278136, 9490111136

### ఆన్‌లైన్ లో కళ్యాణం కొరకు బుకింగ్ విధానం

1. వెబ్‌సైట్‌లో నిత్యకళ్యాణం బటన్ ని ఎంచుకోండి.
2. మీ నక్షత్రానికి తగిన తేదీల కొరకు నిత్యకళ్యాణం డేట్స్ బటన్ ని ఎంచుకోండి.
3. ఆ తేదీలకు పరిమితి కొరకు గో టు సెర్చ్ బటన్ ని ఎంచుకోండి.
4. తేదీను ఎంచుకున్న తరువాత పరిమితి కొరకు చెక్ ఫర్ అవైలబిలిటి బటన్ ని ఎంచుకోండి.
5. పరిమితి లభించినచో పేరు నమోదు కొరకు రిజిస్టర్ బటన్ ని ఎంచుకోండి.

నిత్య కళ్యాణ శోభితుడైన శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారికి కళ్యాణం జరిపించండి. అందుకు మీ అమ్మాయి లేదా మీ అబ్బాయి జన్మ నక్షత్రం తెలియజేస్తే చాలు. దేవాస్థానం అర్చకులు, పురోహితులు మీరు ఎప్పుడు శ్రీ స్వామివారికి కళ్యాణం జరిపించుకోవాలో తెలియజేస్తారు. మీరు దగ్గర ఉండి జరిపించుకోవచ్చు లేదా దేవాస్థానం వారికి మీ వివరాలు ఇస్తే కళ్యాణం జరిపిస్తారు.చక్కటి సంబంధం అమ్మాయి లేదా అబ్బాయికి కుదిరి తీరుతుందితథ్యం. కళ్యాణ రుసుము : **రూ॥ 1000/-** మాత్రమే శ్రీ స్వామి వారి కళ్యాణం జరిపించు కొనువారు జన్మనక్షత్రం, పూర్తిపేరు, గోత్రం తెలుపవలెను. Online ద్వారా చెల్లించి మీ గోత్ర నామాలు నమోదు చేసుకోగలరు.

# శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్టు

(రి.నెం. 04/2017)

"అన్నిదానములకన్న అన్నదానము మిన్న" అని ఆర్యోక్తి. ఈ దివ్యక్షేత్రములో ప్రతిరోజు రాత్రిపూట శ్రీ స్వామి వారికి కళ్యాణం (సాయంత్రం 5.00గం॥ల నుండి రాత్రి 9.00గం॥ల వరకు) జరుగును. ఈ గ్రామం కుగ్రామం కావటం వల్ల శ్రీ స్వామి వారి కళ్యాణానంతరం ఎటువంటి ఆహారము దొరకనందున యావన్మంది భక్తులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అన్నదానము ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమములో పాలుపంచుకొని మీరు కోరుకున్న తిథి (రోజున) అన్నదానము జరిపించుకొనవలసినదిగా కోరుతున్నాము. ఈ దివ్యక్షేత్రములో అన్నదాన పథకమునకు ఉదారులైన దాతల నుండి నిత్యాన్నదాన పథకమునకు విరాళములు ఆహ్వానించుచున్నాము. ఈ నిధికి విరాళములు యిచ్చు దాతలను క్రింది విధంగా పరిగణించుచున్నాము.

| మహారాజ పోషకులు | రాజ పోషకులు | పోషకులు | దాతలు |
| --- | --- | --- | --- |
| రూ॥ 1,00,000/- పైన | రూ॥ 50,000/- పైన | రూ॥ 10,000/- పైన | రూ॥ 5000/- పైన |

# శ్రీ వీరేశ్వరస్వామివారి దేవస్థానములో జరుగు నిత్యకళ్యాణ తారాబలాల పట్టిక

## 1 జనవరి 2025 నుండి 31 డిసెంబర్ 2025 వరకు

| జన్మ నక్షత్రం | జనవరి | ఫిబ్రవరి | మార్చి | ఏప్రియల్ | మే | జూన్ | జూలై | ఆగష్టు | సెప్టెంబర్ | అక్టోబర్ | నవంబర్ | డిసెంబర్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్వని, మఖ, మూల | 4,12,22,31 | 8, 18, 27 | 8, 17, 27 | 4, 14, 23 | 1,11,21,29 | 7, 17, 25 | 4, 5, 14 | 1,10,19,28 | 15, 24, 25 | 4, 12, 22 | 1, 9,18, 28 | 6, 15, 25 |
| భరణి, పుబ్బ, పూర్వాషాఢ | 5, 13, 23 | 1,9,19,28 | 9,18,19,28 | 5, 15, 24 | 2, 21, 30 | 8, 18, 26 | 6, 15, 23 | 2,11,20,29 | 8, 16, 26 | 5, 13, 23 | 10, 19, 29 | 7, 16, 26 |
| కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ | 6, 14, 24 | 2, 10, 20 | 1,10,20,29 | 6, 16, 25 | 3,13,22,31 | 9, 19, 27 | 7, 16, 24 | 3,12,21,30 | 17, 27 | 6, 14, 24 | 2, 20, 30 | 8,17,18,27 |
| రోహిణి, హస్త, శ్రవణం | 15, 25 | 3,11,12,21 | 2, 11, 21 | 7, 17, 26 | 4, 14, 23 | 1, 10, 11, 20, 28 | 8, 17, 25 | 4,13,22,21 | 1,9,18,28 | 7, 15, 25 | 3, 11, 21 | 1, 9,19,28 |
| మృగశిర, చిత్త, ధనిష్ఠ | 7, 16, 26 | 4,13,22,23 | 3,12,22,30 | 8, 18, 27 | 5, 15, 24 | 2,12, 21,29 | 9, 18, 26 | 5, 14, 23 | 2,10,19,29 | 8, 16, 26 | 4, 12, 13, 22, 23 | 2,10,20,29 |
| ఆరుద్ర, స్వాతి, శతభిషం | 8,17,27,28 | 5, 14, 24 | 4,13,23,31 | 9, 19, 28 | 6, 16, 25 | 3, 13, 30 | 10, 19, 27 | 6, 15, 24 | 3,11,20,30 | 9, 17, 27 | 14, 24 | 11, 21, 30 |
| పునర్వసు,విశాఖ,పూర్వాభాద్ర | 1, 9, 18 | 6, 15, 25 | 5, 14, 24 | 10, 20, 29 | 7, 8, 17, 18, 26 | 4, 14, 22 | 1, 11, 20, 28, 29 | 7, 16, 25 | 4, 12, 21 | 1, 18, 28 | 6, 15, 25 | 3,12,22,31 |
| పుష్యమి,అనూరాధ,ఉత్తరాభాద్ర | 2, 10, 19, 20, 29 | 7, 16 | 6, 15, 25 | 2, 11, 21 | 9, 19, 27 | 5, 15, 23 | 2,12,21,30 | 8, 17, 26 | 5, 13, 22 | 2, 10, 19, 20, 29 | 7, 16, 26 | 4, 13, 23 |
| ఆశ్లేష, జేష్ఠ, రేవతి | 3,11,21,30 | 17 | 7, 16, 26 | 3, 12, 13, 22, 30 | 10, 20, 28 | 6, 16, 24 | 3,13,22,31 | 9, 18, 27 | 6, 14, 23 | 3, 11, 21, 30, 31 | 8, 17, 27 | 5, 14, 24 |

సాధనతార(6)లో శ్రీ స్వామివారికి కళ్యాణములు జరిపించుకొనినచో అద్భుత ఫలితములు మరియు 2,4,8,9 తారలలో జరిపించుకొనినచో అనుకూల ఫలితములు లభించును.

(3,5,7 తారలు ఇచ్చట సూచించబడలేదు)

**సాధన తార :- విద్య, ఉద్యోగం, కళ్యాణం సంపత్ తార :- సంపద క్షేమ తార :- కుటుంబ ఆరోగ్యం మిత్ర తార :- సఖ్యత పరమమిత్ర తార :- భాగస్వాములు సఖ్యత**








శ్రీ స్వామి వారి సేవలో.... మాచిరాజు లక్ష్మీనారాయణ

సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి

మరియు ధార్మిక, ఆలయ సిబ్బంది

మురమళ్ళ, ఐ.పోలవరం మండలం, డా॥ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా -533 219, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 08856-278136, 9490111136

Designed & Printed : 10-02-2025